KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 200 మంగళవారం 21 జూలై 2026 పేజీలు 8 వెల : 05
Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar





# తొలి రోజే దుమారం

- నీట్, అయోధ్యలో విరాళాల చోరీ, విద్యార్థుల నిరసనలపై పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళనలు
- పలుమార్లు వాయిదాపడిన ఉభయ సభలు
- 'ఇండియా'కూటమి నేతల ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఉభయసభలు హోరెత్తిపోయాయి
- తామిచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ కు విపక్షాలు పట్టుబట్టాయి

# వాస్తవాలను ప్రజలకు వివరించాలి



- సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల ప్రైవేటీకరణ.. అది దుష్ప్రచారమే!
- డాక్యుమెంట్ రైటర్లకు ఉపాధి మార్గాలు చూపిస్తాం
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు
- "ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలందించేందుకు ప్రభుత్వం కత నిశ్చయంతో ఉంది

**అమరావతి**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారంటూ కొందరు పని గట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని... దీనిపై వాస్తవాలను ప్రజలకు తెలియ జేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు ఆదేశించారు. ప్రజలకు - మిగతా3లో



# 'తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్'కు 500 కొత్తవాహనాలు

- పరిశీలించిన సీఎం చంద్రబాబు
- ప్రజలకు ఈ సేవలపై స్పష్టమైన అవగాహన కలిగేలా, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన బ్రాండింగ్ డిజైన్లకు ముఖ్యమంత్రి ఆమోదం

**అమరావతి**

రాష్ట్రంలో మాతా-శిశు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోన్న ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు మరింత నాణ్యమైన, సురక్షితమైన రవాణా సేవల్ని అందించేందుకు కొత్తగా 'తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను అందుబాటులోకి తెస్తోంది. ఈ వాహనాలను సోమవారం ముఖ్య మంత్రి చంద్రబాబు సీఎం క్యాంపు కార్యాలయంలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా కార్యక్రమం కోసం సిద్ధం చేసిన వాహనాల రూపకల్పన, - మిగతా3లో




# కోరలు చాస్తున్న పేదరికం

- పాకిస్థాన్‌ను చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం..
- పాకిస్థాన్‌లో ప్రమాదకర స్థాయికి చేరిన పేదరికం
- గడిచిన ఆరేళ్లలో 21.8శాతం నుంచి 28.9శాతానికి పెరిగిన వైనం
- పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లోనే ఎక్కువ ప్రభావం

# 'అపార్' తల్లిదండ్రుల ఇష్టం

- సమ్మతి పత్రంలో ఆప్ట్-అవుట్ ఆప్షన్ ఉండాల్సిందే
- ఆ మేరకు సవరణలు చేపట్టాలి
- సీబీఎస్ఈకి ఆదేశాలు జారీ చేస్తామన్న సుప్రీంకోర్టు
- దేశవ్యాప్తంగా ఒడిశా హైకోర్టు తీర్పు అమలుకు నిర్ణయం





# డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయి

- కేంద్రమంత్రి జేపీ నడ్డాతో క్రాక్‌చ్ జనతా పార్టీ నాయకుల భేటీ

# ఆక్వా కల్చర్ రంగాన్ని ఆదుకోండి



- సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతివ్వండి
- ఏరియేటర్లు, ప్రాసెస్ చేయని పొగాకుపై జీఎస్టీ తగ్గించండి
- రొయ్యల మేత తయారీలో ప్రధాన ముడిసరుకైన సోయాబీన్ మీల్ ధరలు విపరీతంగా పెరగడంతో, మేత తయారీ ఖర్చులు పెరిగాయి
- ముగ్గురు కేంద్ర మంత్రులకు వేర్వేరుగా లేఖలు రాసిన సీఎం చంద్రబాబు

**అమరావతి**

జన్యుపరంగా మార్పు చేసిన సోయాబీన్ మీల్ ను దిగుమతి చేసుకునేందుకు రొయ్యల మేత తయారీ దారులకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ కు లేఖ రాశారు. రొయ్యల మేత తయారీలో ప్రధాన ముడిస రుకైన సోయాబీన్ మీల్ ధరలు విపరీతంగా పెరగడంతో, మేత తయారీ ఖర్చులు పెరిగాయని వివరించారు. దీనివల్ల రొయ్యల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొం టున్నారని సీఎం స్పష్టం చేశారు. దేశంలో రొయ్యల మేత కొరతను తీర్చేందుకు, ధరల నియంత్రణకు సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతి ఇవ్వాలని కోరారు. 2021లోనూ రొయ్యల మేత తయారీదారులకు పరిమిత స్థాయిలో దిగుమతి చేసుకునేందుకు అనుమతులిచ్చారని - మిగతా3లో



# అంతరిక్ష రంగంలో యువత అద్భుతాలు

- వర్షాలు బాగుండాలి
- వర్షాకాల సమావేశాలూ బాగుండాలి
- రెండూ బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభంలో మోదీ పిలుపు
- "దేశ పురోగతిలో యువత పాత్ర అత్యంత కీలకం
- వారి సామర్థ్యాలు, ఆకాంక్షలు అంతరిక్షమంత విశాలమైనవి.
- 56 ఏళ్ల యువకుని గురించి మాట్లాడట్లేదు
- రాహుల్‌కు మోదీ చురక

# ఏపీ యువతకు టూరిజం గైడ్స్‌గా అవకాశాలు

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

జైపూర్‌లో టూరిజం గైడ్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ నరేంద్ర సింగ్‌తో మంత్రి భేటీ



**అమరావతి**

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజస్థాన్ లోని జైపూర్‌లో రెండో రోజు పర్యటిస్తున్న మంత్రి దుర్గేష్ .. టూరిస్ట్ గైడ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ నరేంద్ర సింగ్ రాథోర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివద్ధి, యువతకు ఉపాధి కల్పనపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026 వార్షిక బడ్జెట్‌లో పర్యాటక, ఆతిథ్య రంగాలకు విశేష ప్రాధాన్యం - మిగతా3లో

# ఎస్సీ నియోజకవర్గంగా పులివెందుల?

**కడప :** పులివెందుల పేరెత్తగానే వైఎస్ ఫ్యామిలీ గుర్తుకొస్తుంది. రాజశేఖర రెడ్డి డబుల్ హ్యాట్రిక్, జగన్ మోహన్ రెడ్డి హ్యాట్రిక్ విజయాలు సాధించిన అసెంబ్లీ స్థానం ఇది. ఇక్కడ 1978 నుంచి వైఎస్ ఫ్యామిలీదే హవా. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ ఒక్కసారి కూడా పసుపు జెండాను ఎగరేయలేకపోయింది. వైఎస్ కుటుంబానికి కంచుకోట లాంటి ఈ నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో జగన్ పోటీ చేయలేని పరిస్థితులు ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గం వైఎస్ కుటుంబానికి కంచుకోట. 1978 నుంచి ఇక్కడ వైఎస్ కుటుంబ సభ్యులే ఎమ్మెల్యేలుగా గెలుస్తున్నారు. రాజశేఖర రెడ్డి ఆరుసార్లు పులివెందుల నుంచి ఎమ్మెల్యేగా గెలవగా.. 2011లో జరిగిన ఉపఎన్నికలో ఆయన సతీమణి విజయమ్మ గెలిచారు. వైఎస్ జగన్ ఇక్కడి నుంచి హ్యాట్రిక్ సాధించారు. రాజశేఖర రెడ్డి సోదరులైన పురుషోత్తం రెడ్డి, వివేకానంద రెడ్డి కూడా ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేలుగా పని చేశారు. 1983 నుంచి ఇప్పటి వరకూ టీడీపీ పులివెందులలో ఒక్కసారి కూడా గెలవలేకపోయింది.

అయితే వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితి పూర్తిగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అసలు పులివెందుల నుంచి వైఎస్ జగన్, ఆయన కుటుంబీకులు పోటీ చేసే పరిస్థితి లేకపోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్నారు. దీనికి వారు ఓ కారణాన్ని బలంగా చెబుతున్నారు. అదే నియోజకవర్గాల పునర్విభజన.2029 నాటికి డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయితే.. ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుంది. అదే సమయంలో




నియోజకవర్గాల స్వరూపం, రిజర్వేషన్లు మారతాయి. ఈ క్రమంలోనే పులివెందుల నియోజకవర్గంలోనూ మార్పులొస్తాయని.. ఇది ఎస్సీ రిజర్వ్‌డ్‌గా మారొచ్చని లేదంటే అసలు నియోజకవర్గమే లేకుండా పోవచ్చని కొందరు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వైసీపీ కీలక నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తోన్న పుంగనూరు నియోజకవర్గానికి కూడా ఇదే పరిస్థితి ఎదురు కావచ్చని చెబుతున్నారు.దీనికి 2008 డీలిమిటేషన్‌కు సంబంధించిన ఉదాహరణలు కూడా ప్రస్తావిస్తున్నారు. 2004 ఎన్నిల వరకు కడప జిల్లాలోని బద్వేల్ నియోజకవర్గం జనరల్ స్థానంగా ఉండేదని.. కానీ పునర్విభజన తర్వాత ఎస్సీ రిజర్వ్‌డ్‌గా మారిందని గుర్తు చేస్తున్నారు. ఆ డీలిమిటేషన్‌లో కావలి నియోజకవర్గం రిజర్వేషన్ మారలేదు. కానీ ఆ నియోజకవర్గం భౌగోళిక స్వరూపం మారింది. కావలి పరిధిలోని వింజమూరు, దత్తలూరు మండలాలను ఉదయగిరి నియోజకవర్గంలో చేర్చారు. అప్పటి అల్లూరు నియోజకవర్గంలోని అల్లూరు, దగదర్తి మండలాలను కావలిలో చేర్చారు. ఫలితంగా ఉదయగిరి నియోజకవర్గంలో మండలాల సంఖ్య 8కి పెరిగింది. రాజకీయ ప్రయోజనాల కోసం కావలికి 10 కి.మీ.లో ఉండే జలదంకి మండలాన్ని (గతంలో అల్లూరు నియోజకవర్గంలో ఉండేది) తీసుకెళ్లి ఉదయగిరి నియోజకవర్గంలో కలిపారు. 2009కి ముందు చిత్తూరు పార్లమెంట్ జనరల్ స్థానంగా ఉండేది. డీలిమిటేషన్ తర్వాత అది ఎస్సీ రిజర్వ్‌డ్‌గా మారింది.2009 ఎన్నికలకు ముందు జరిగిన డీలిమిటేషన్ ప్రక్రియలో టీడీపీకి బలంగా ఉన్న స్థానాల్లో చాలా మార్పులు జరిగాయని.. అధికార కాంగ్రెస్‌కు అనుకూలంగా పునర్విభజన ప్రక్రియ జరిగిందని.. ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి కూడా డీలిమిటేషన్ ప్రక్రియను తనకు అనుకూలంగా మలుచుకునే అవకాశాలు లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుఅయితే నియోజకవర్గాల పునర్విభజన జరగడం అనేది పూర్తిగా పార్లమెంట్ చేతుల్లో ఉంది. 2026 ఏప్రిల్‌లో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. అయితే రాజ్యాంగ సవరణకు అవసరమైన మెజార్టీ రాకపోవడంతో ఈ బిల్లు ఆమోదం పొందలేదు. జులై 20 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదింపజేసేందుకు ఎన్డీయే సర్కారు ప్రయత్నించే అవకాశం ఉంది.ఈ బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదింపజేసేందుకు ఎన్డీయే సర్కారు ప్రయత్నించే అవకాశం ఉంది.

# అనకాపల్లి నుంచి అయోధ్యకు ట్రైన్

**విశాఖపట్టణం :** అనకాపల్లి నుంచి అయోధ్య, కాశీకి ప్రత్యేక రైలు ఆదివారం బయల్దేరి వెళ్లింది. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్.. ఈ ప్రత్యేక రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఐదురోజుల పాటు దివ్యదర్శన యాత్ర కొనసాగనుండగా.. ప్రయాణం, వసతి. వైద్యం, భోజనం అన్నీ ఉచితంగా సమకూర్చనున్నారు. ఎంపీ సీఎం రమేష్ ఈ ప్రత్యేక రైలును ఏర్పాటు చేయించారు. సెప్టెంబర్ నెలలో మరో ప్రత్యేక రైలు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని భక్తులకు అయోధ్య రామయ్య దర్శనం కల్పిస్తామని తెలిపారు.కాశీ, అయోధ్యకు వెళ్లాలనుకునే భక్తులకు శుభవార్త. అనకాపల్లి నుంచి కాశీ, అయోధ్యకు ప్రత్యేక రైలు ఆదివారం బయల్దేరి వెళ్లింది. ఈ ప్రత్యేక రైలును రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఆదివారం ఉదయం అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో జెండా ఊపి ప్రారంభించారు. అనకాపల్లి నుంచి అయోధ్య, కాశీ ఉచిత దివ్య దర్శన యాత్ర పేరుతో ఈ ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. తొలి విడతలో 1,500 మంది భక్తులు అయోధ్య, కాశీ పుణ్యక్షేత్రాల దర్శనానికి ప్రత్యేక రైలులో బయల్దేరి వెళ్లారు. రైలును ప్రారంభించిన అనంతరం ఎంపీ సీఎం రమేష్.. రైలులో ప్రయాణించి, ప్రయాణికులతో ముచ్చటిం చారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి బోగీలోకి వెళ్లి యాత్రికుల సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు.ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అయోధ్య, కాశీ ఉచిత దర్శన హామీని నిలబెట్టుకున్నట్లు తెలిపారు. ఉచిత దివ్య దర్శన యాత్ర ఐదు రోజుల పాటు కొనసాగుతుందని వెల్లడించారు. అయోధ్య – కాశీ దర్శనం ప్రతి హిందువు జీవితంలో ఒక ఆధ్యాత్మిక అనుభూతని.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు శ్రీరాముడు, కాశీ విశ్వనాథుడి దర్శనం కల్పించాలనే సంకల్పంతో ఈ యాత్ర ప్రారంభించినట్లు వెల్లడించారు. యాత్రలో భాగంగా ప్రయాణం, భోజనం, వసతి, త్రాగునీరు, వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు



వివరించారు. ప్రతి కోచ్‌కు ప్రత్యేక ఇంఛార్జిలను, వాలంటీర్లను నియమించామని.. భక్తుల కోసం ప్రత్యేక వైద్య బృందాలు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.యాత్రికులను స్వాగతిం చడానికి, ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ముందుగానే వారణాసికి ప్రత్యేక వాలంటీర్ల బృందాన్ని పంపించామని.. ముందుగా కాశీ విశ్వనాథ స్వామి దర్శనం, అనంతరం అయోధ్య శ్రీరామ జన్మభూమి దర్శనం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ యాత్ర పూర్తిగా సేవా కార్యక్రమం మాత్రమేనన్న ఎంవీ సీఎం రమేష్.. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రతి భక్తుడికి దశలవారీగా ఈ అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. రెండో విడత ప్రత్యేక రైలును సెప్టెంబర్‌లో ఏర్పాటు చేస్తామని.. ప్రజల స్పందన, అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని ప్రత్యేక రైళ్లను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

ప్రత్యేక రైలును సెప్టెంబర్‌లో ఏర్పాటు చేస్తామని.. ప్రజల స్పందన, అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని

# పొత్తులకు వైసీపీ ప్రయత్నాలు

**విజయవాడ :** జగన్ వచ్చే ఎన్నికల్లో పొత్తుకు సిద్ధమవుతున్నారా? అంటే రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. ఎప్పుడూ దేనినీ తోసిపుచ్చలేం. ప్రచారమని ఇప్పుడు అనుకున్నా.. బలమైన ప్రత్యర్థిని మట్టికరిపించాలంటే తన బలగాన్ని కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. అదే యుద్ధనీతి. రీతి కూడా. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉంది. అయితే కూటమి పాలనపై వామపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయి. చంద్రబాబు పాలనపై విరుచుకుపడుతున్నాయి. అలాగే ప్రతి సమస్యపై పోరాడుతున్నాయి. మరొకవైపు కూటమి లో జరుగుతున్న ప్రతి ఘటనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎర్రదండు కార్యక్రమాలను రూపొందిం చుకుంది కూటమిలో బీజేపీ ఉండటంతో సహజంగానే వామపక్షాలు జగన్ కు చేరువవుతాయంటున్నారు. అలాగని జగన్ కూడా బీజేపీకి దూరం కాదు. కానీ ప్రత్యక్షంగా పొత్తు లేదు కాబట్టి వైసీపీతో కలసి నడవటానికి ఎర్రన్నలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సీపీఐ నేత రామకృష్ణ ఇటీవల కాలంలో పదే పదే విమర్శలు చేయడం, సీపీఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సయితం ప్రతి అంశంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పందించడం ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. అలాగేఇక సీపీఎం తొలి నుంచి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగానే గళం విప్పుతూనే ఉంది. ఈ రెండు పార్టీలతో కలసి జగన్ వెళతారన్న ప్రచారం జరుగుతుంది. ఇప్పటి వరకూ జగన్ ఒంటరిగానే పోటీ చేస్తూ వచ్చారు. వామపక్షాలు మాత్రం ఒకసారి పవన్ తో కలసి పోటీ చేసి ఒక్క స్థానాన్ని కూడా దక్కించుకోలేదు. ఆ మాట కొస్తే రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వామపక్షాలకు ఇప్పటి వరకూ ప్రాతినిధ్యం లేదు. అయితే జగన్ కు తన బలం, బలగంపై అపార నమ్మకం ఉంది. ఒంటరిగానే పోటీ చేయాలన్న తపన ఉంది. కానీ కూటమిని ఎదుర్కొనాలంటే ఓటు బ్యాంకు లేకపోయినా గట్టి వాయిస్ ఉన్న వామపక్ష పార్టీలు తోడుగా నిలిస్తే కొంత రాజకీయంగా ఉపయోగం ఉంటుందని జగన్ భావిస్తున్నట్లు తెలిసింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ



లేకపోయినా వామపక్షాలతో జగన్ పొత్తు పెట్టుకునే అవకాశాలు మాత్రం కొట్టిపారేయలేం.వైసీపీ గత ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయింది. 151 స్థానాల నుంచి 11కు పడిపోయింది. దీనికి కారణాలు ఏంటన్నవి అందరికీ తెలిసినా.. వైసీపీకి మాత్రం ఇంకా బోధపడలేదు. దీంతో ఇటు పార్టీలోను, అటు నాయకుల్లోనూ మార్పు కనిపించడం లేదన్న వాదన ఉంది. వాస్తవానికి ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు కామనే అయినా.. కారణాలు తెలుసుకుని ముందుకు సాగాల్సిన అవసరం పార్టీలపై ఉంటుంది. వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి.ప్రస్తుత ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత లేదా పుట్టబోయే వ్యతిరేకత తమకు మేలు చేస్తుందని వైసీపీ నాయకులు అంచనా వేసుకుంటున్నారు. వాస్తవానికి ఇది పార్టీ అధిష్టానంలోనే ఉంది. అందుకే క్షేత్రస్థాయి నాయకులు కూడా అదే దారిలో నడుస్తున్నారు. దీంతో వైసీపీలో సరైన దిశానిర్దేశం లేకుండానే నాయకులు ముందుకు సాగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఫలితంగా పార్టీ పుంజుకునే విషయంలో ఇంకా వెనుక బడే ఉందన్నది వాస్తవం.ముఖ్యంగా నియోజకవర్గాల స్థాయిలో పార్టీకి భారీ ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే వైఖరి పార్టీకి కలిసి రాకపోగా.. వివాదాలకు కేంద్రంగా మారుతోంది. దీనిని సరిచేయాల్సి పార్టీ అధిష్టానం కూడా మౌనంగానే ఉండడం గమనార్హం. అంతా నేతలే చూసుకుంటారులే అనే ధోరణి అవలంభించడంతో పరిస్థితి ఇబ్బందిగానే ఉందన్నది పార్టీకి తెలిసినా.. నాయకులకు ఎలాంటి దిశానిర్దేశం చేయడం లేదు. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో కేవలం నలుగురైదుగురు నాయకులు మాత్రమే యాక్టివ్‌గా ఉన్నారు.సీమలో కూడా కేవలం ఇద్దరు ముగ్గురు నేతలు మాత్రమే వాయిస్ వినిపిస్తున్నారు. ఇక, ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణాలో ఒకరిద్దరు కూడా తక్కువగానే ఉన్నారు. గుంటూరులో అయితే.. అంబటి రాంబాబు కేంద్రంగానే వైసీపీ రాజకీయాలు సాగుతున్నాయి. ఇలా.. చేయడం వల్ల పార్టీపరంగా వచ్చే ఇమేజ్ మాట ఎలా ఉన్నా.. పోతున్న ఇమేజే ఎక్కువగా ఉంది. దీంతో రాజకీయంగా వైసీపీ పుంజుకోవడం కూడా కష్టమేనన్న భావన వ్యక్తమవుతోంది. మొత్తంగా ఈ రెండేళ్లలో పార్టీ పెద్దగా పుంజుకున్నది అయితే లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.పుంజుకోవడం కూడా కష్టమేనన్న భావన వ్యక్తమవుతోంది. మొత్తంగా ఈ రెండేళ్లలో పార్టీ పెద్దగా పుంజుకున్నది అయితే లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## వాస్తవాలను ప్రజలకు వివరించాలి

-మొదటిపేజీ తరువాయి

మెరుగైన సేవలందించేందుకే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్లో సోమవారం వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారనే అంశం సమీక్షలో ప్రస్తావనకు వచ్చింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలందించేందుకు ప్రభుత్వం కత నిశ్చయంతో ఉంది. రిజిస్ట్రేషన్ సేవలను మరింత సులభతరం చేసేలా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రం--ఖఓలను ఏర్పాటు చేస్తున్నాం. ఇది ప్రైవేటీకరణ ఎంత మాత్రమూ కాదు. పాస్ పోర్టు సేవా కేంద్రాల తరహాలోనే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు పని చేస్తాయి. పాస్ పోర్టు సేవా కేంద్రాల పనితీరు ఏ విధంగా జరుగుతుందోం ఆ తర్వాత ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో వివరించండి. పాస్ పోర్టు సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాక పాస్ పోర్టు ప్రాసెసింగ్ అనేది చాలా సులువైంది. ఇదే తరహాలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల పనితీరు ఉంటుంది. అయితే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల విషయంలో కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల వల్ల కలిగే లాభాలను వివరించాలి. అలాగే డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి ఇబ్బంది లేని విధంగా మార్గాలు చూపెడతాం. దీపం--2.0 పథక లబ్దిదారులకు ఇచ్చే సబ్సిడీని క్రమపద్ధతిలో ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ సబ్సిడీని నిర్ధారిత తేదీల్లో ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి. ఈ అంశంపై పౌర సరఫరాల శాఖ--ఆర్థిక శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలి. దీనికి సంబంధించిన సాంకేతిక అంశాలను పరిశీలించి అమలు చేయాలి"అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. జలధార పనులకు వీబీ జీ రామ్ జీ పనుల్ని అనుసంధానం చేయాలి. ప్రజాభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పని విధానం మార్చుకోవాలి. పరిపాలనా విధానాలను మెరుగుపరుచుకోవాలి. సమస్యలు ఉత్పన్నమయ్యాక చర్యలు తీసుకోవడంతోపాటు... ముందుగానే ఏయే సమస్యలు వస్తాయనే విషయాన్ని అంచనా వేసి.. దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆక్వా కల్చర్ రంగాన్ని ఆదుకోండి

-మొదటిపేజీ తరువాయి

లేఖలో పేర్కొన్నారు. ఈక్వెడార్ నుంచి పెరిగిన రొయ్యల ఉత్పత్తి, ఎగుమతుల వల్ల అంతర్జాతీయ మార్కెట్లలో దేశీయ ఉత్పత్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అమెరికా, చైనా , యూరోప్ లాంటి ప్రధాన మార్కెట్లలో భారతీయ రొయ్యల ఎగుమతులు తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నాయని సీఎం తన లేఖలో వివరించారు. జన్యుమార్పిడి చేసిన సోయాబీన్‌ను వ్యవసాయానికి, విత్తన ఉత్పత్తికి వినియోగించే అవకాశం లేదని తద్వారా జీవ వైవిధ్యానికి దేశీయ వంగడాలకు ముప్పు లేదని సీఎం వివరించారు. ప్రభుత్వం సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతి ఇస్తే రొయ్యల మేత పరిశ్రమకు నాణ్యమైన ముడిసరుకు అందుబాటులోకి వస్తుందని సీఎం స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని అక్వా కల్చర్ రంగాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్ కు ముఖ్యమంత్రి లేఖ రాశారు. ఈక్వెడార్ నుంచి అమెరికా, చైనా, యూరోప్ లాంటి దేశాలకు ఎగుమతులు పెరగటంతో అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యల ధరలు గణనీయంగా పడిపోయాయని తెలిపారు. దేశంలో ఫిష్ మీల్ లభ్యతను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర వాణిజ్య మంత్రిని, అదేవిధంగా జీఎం సోయాబీన్ మీల్ దిగుమతికి కూడా అనుమతి కేంద్రమంత్రిని కోరారు.

## ఏపీ యువతకు టూరిజం గైడ్స్‌గా అవకాశాలు

-మొదటిపేజీ తరువాయి

కల్పించిందని.. అందులో భాగంగా పర్యాటక రంగంలోని 20 కీలక విభాగాలలో 10,000 మంది యువతకు టూరిజం అండ్ హాస్పిటాలిటీ స్కిల్ కౌన్సిల్ వంటి సంస్థల ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ అందించాలని నిర్ణయించిన అంశాన్ని గుర్తుచేశారు. ఈ అంశాన్ని దష్టిలో ఉంచుకొని ఆల్ ఇండియా టూరిజం గైడ్స్ ఫెడరేషన్ సహకారంతో ఎక్కువ మంది ఆంధ్రప్రదేశ్ యువతకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించి వారిని ప్రొఫెషనల్ టూర్ గైడ్స్‌గా తీర్చిదిద్దాలని మంత్రి దుర్గేష్ ఆయనను కోరారు. తద్వారా స్థానిక యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యాటకులు తమ పర్యటనల్లో వ్యక్తిగత గైడ్స్ కావాలని కోరుకుంటే ఈ శిక్షణ పొందిన యువత ఎంతగానో దోహదపడతారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో పర్యాటక రంగం ద్వారా రాష్ట్రంలోయువతకు భారీగా ఉపాధి అవకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు. పర్యటనలో మంత్రి దుర్గేష్ తో పాటు ఏపీ పర్యాటక స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ఉన్నారు.

## 'తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్'కు 500 కొత్తవాహనాలు

-మొదటిపేజీ తరువాయి

భద్రతా ప్రమాణాలు, తల్లి--శిశువులకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలు, వాహనాలపై రూపొందించిన బ్రాండింగ్ నమూనాలను ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు ఈ సేవలపై స్పష్టమైన అవగాహన కలిగేలా, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన బ్రాండింగ్ డిజైన్లకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలు, వారి నవజాత శిశువులు, సహాయకులను ఉచితంగా వారి ఇళ్లకు చేర్చడంతో పాటు అధిక ప్రమాద గర్భిణులు, తీవ్ర రక్తహీనతతో బాధపడే గర్భిణులకు వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రులకు వచ్చే గర్భిణులకు ఈ వాహనాలతో రవాణా సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రత్యేక వాహనాలను వినియోగించనున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 2.75 లక్షల మంది బాలింతలు ఈ సేవల ద్వారా ప్రయోజనం పొందనున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య--కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి వీరపాండ్యన్, ఆ శాఖ ఉన్నతాధికారులు, జాతీయ ఆరోగ్య మిషన్ అధికారులు పాల్గొన్నారు.

## దోబూచులాడుతున్న వరుణుడు

**విజయవాడ :** వరుణుడు దోబూచులాడుతున్నాడు. అప్పుడప్పుడూ వర్షాలు కురుస్తున్నా కూడా సాధారణం కంటే అతి తక్కువ వర్షపాతం నమోదైంది. ఏపీలో జూలై నెలలో 35 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఐదు జిల్లాలు మినహా మిగతా అన్ని జిల్లాలలో లోటు వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. మరోవైపు ఎల్ నినో కారణంగా దేశంలోని అనేక ప్రాంతాలలో తక్కువ వర్షపాతం నమోదౌతుందని ఐఎండీ అధికారులు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుణుడు దోబూచులాడుతున్నాడు. దీంతో ఏపీలో లోటు వర్షపాతం 35 శాతానికి పెరిగింది. రాష్ట్రంలోని మొత్తం 28 జిల్లాలలో దాదాపు 20 జిల్లాలలో తక్కువ లేదా అత్యల్ప వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. జూన్ 1 నుంచి జూలై 17 మధ్య సాధారణ వర్షపాతం 162.6 మి.మీ. కాగా, రాష్ట్రంలో 106.3 మి.మీ. వర్షపాతం మాత్రమే నమోదైనట్లు ఐఎండీ తెలిపింది. కోస్తాంధ్ర ప్రాంతంలోని గుంటూరు, పల్నాడు, విజయనగరం జిల్లాలు.. అలాగే రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలలో సాధారణం లేదా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని ఈ జిల్లాలు మినహా, మిగిలిన జిల్లాలలో తక్కువ లేదా భారీ లోటు వర్షపాతాన్ని నమోదు చేసినట్లు ఐఎండీ వెల్లడించింది.పశ్చిమ గోదావరి, అన్నమయ్య, యానాం జిల్లాల్లో 60 శాతం లోటు వర్షపాతం నమోదు కాగా.. అల్లూరి సీతారామ రాజు జిల్లాలో 50 శాతం కంటే ఎక్కువ లోటు నమోదైంది. అలాగే తిరుపతి, కడప, బాపట్ల, తూర్పు గోదావరి, పార్వతీపురం మన్యం, ప్రకాశం జిల్లాల్లో 40 శాతం కంటే ఎక్కువ వర్షపాత లోటు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, అనంతపురం జిల్లాలో మాత్రమే సాధారణ స్థాయికి సమానమైన 95.7 మి.మీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 1 నుంచి జూలై 17 వరకు సాధారణ వర్షపాతం 192.7 మిల్లీమీటర్లతో పోలిస్తే 35 శాతం లోటుతో 126 మి.మీ వర్షపాతం నమోదైనట్లు వెల్లడించారు. రాయలసీమకు సంబంధించి సాధారణంగా కురవాల్సిన 119.9 మి.మీ వర్షపాతానికి బదులుగా 83.3 మి.మీ వర్షపాతం నమోదైందని.. ఇది 31 శాతం లోటని ఐఎండీ తెలిపింది.మరోవైపు జూలైలో రుతుపవనాల వేగం మందగించడంతో.. గత వారం రోజులుగా కొన్ని ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్ నుంచి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. జూలైలో రుతుపవనాల వేగం మందగించడంతో.. గత వారం రోజులుగా కొన్ని ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్ నుంచి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# పార్లమెంటులో ప్రత్యేక హోదాపై గళమెత్తండి

## - ఎంపీలకు డా. నర్రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి



వేంపల్లె ( కదిలించే వార్త )జూలై 20:

ఈ నెలలో ప్రారంభమవుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధనే ప్రధాన అజెండాగా తీసుకుని రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులందరూ గట్టిగా పోరాడాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక హోదా ఆంధ్రప్రదేశ్‌కు హక్కు మాత్రమే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి సంజీవని వంటిదని అన్నారు. 2014 ఫిబ్రవరి 20న అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్ల పాటు ప్రత్యేక హోదా కల్పిస్తామని ప్రకటించారని, అనంతరం కేంద్ర మంత్రివర్గం కూడా దీనిపై తీర్మానం చేసి అమలు చేయాలని ప్రణాళికా సంఘాన్ని ఆదేశించిందని గుర్తు చేశారు. అలాగే, బీజేపీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్ల పాటు ప్రత్యేక హోదా అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, తిరుపతి సభలో ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఇదే విషయాన్ని ప్రజల సమక్షంలో ప్రకటించారని తెలిపారు. అయితే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయినా ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు.ప్రస్తుతం అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మిజోరం, మణిపూర్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ప్రత్యేక హోదా ప్రయోజనాలు పొందుతున్నాయని పేర్కొన్నారు. ప్రత్యేక హోదా కలిగితే కేంద్ర ప్రాయోజిత పథకాలలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం వరకు నిధులు భరిస్తుందని, విదేశీ ఆర్థిక సంస్థల సహకారంతో అమలయ్యే పథకాలకూ అధిక ఆర్థిక సహాయం లభిస్తుందని వివరించారు.అదేవిధంగా కేంద్ర పన్నుల్లో రాయితీలు లభించడం వల్ల రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొని, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి, నిరుద్యోగ సమస్య తగ్గుతుందని చెప్పారు. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు.అందువల్ల ఈ పార్లమెంట్ సమావేశాల్లో అయినా రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన ప్రత్యేక హోదా సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు ఏకతాటిపైకి వచ్చి గట్టిగా పట్టు పట్టాలని డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. డబుల్ ఇంజిన్ సర్కారుకు ఇది ఒక ఛాలెంజ్ అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనా సామర్థ్యానికి కూడా ఇది ఒక కీలక పరీక్ష అని ఆయన వ్యాఖ్యానించారు.

# ప్రేమతరు కార్యక్రమంలో మొక్కలు నాటిన శ్రీ సత్యసాయి సేవా సమితి

## - ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

## - కుంచా సాయినాథ్



వేంపల్లె(కదిలించే వార్త )జూలై 20: శ్రీ సత్యసాయి బాబా దివ్యాశీస్సులతో శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో చేపట్టిన "ప్రేమతరు" కార్యక్రమాన్ని వేంపల్లెలో ఘనంగా నిర్వహించినట్లు వేంపల్లె మండల శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కుంచా సాయినాథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా వేంపల్లెలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం ఆవరణతో పాటు గండి రోడ్డులోని శ్రీ కృష్ణ ఆలయం ప్రాంగణంలో సేవా సమితి సభ్యులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు.ఈ సందర్భంగా కుంచా సాయినాథ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్స్ సూచనల మేరకు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణతో పాటు సమాజ శ్రేయస్సు కోసం భగవంతుని పాదపద్మాలకు సమర్పించే సామూహిక సేవగా ఈ ప్రేమతరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు పచ్చని, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా రెండు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ సింగారెడ్డి నరసింహారెడ్డి, శ్రీ వాసవి జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ గొర్లమందల నరసింహులు, వేంపల్లె వెటర్నరీ ఏడీ రవీంద్రనాథ్, పులివెందుల ఏపీఎం గురురాజు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, సత్యసాయి సేవా సమితి సభ్యులు పుల్లగూర గోవర్ధన్, కొప్పరపు శివకిరణ్, తల్లం శివరంజని, బయ్యా సునీత తదితరులు పాల్గొన్నారు.

# పేర్ల పార్థసారధి రెడ్డి జన్మదిన వేడుకల్లో జనసేన నాయకుల



వేముల కదిలించే వార్త జూలై 20

పులివెందుల నియోజకవర్గం వేముల మండలం లోనివేముల గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు. జనసేన పార్టీ రాయలసీమ ప్రోగ్రాం కమిటీ కో కన్వీనర్ భరత్ రెడ్డి గజమాల దృశ్యాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం లోనే కాకుండా రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పార్థసారధి రెడ్డి చాలా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యువరాజు బాబావల్లి ఫారుక్ రమేష్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సాయికుమార్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

## - పులివెందుల మాజీ కో ఆప్షన్- కౌన్సిలర్స్

## - కమిషన్ తనుజాకు వినతి



పులివెందుల కదిలించే వార్త జులై 20

గ్రూప్ 1సర్వీస్ ద్వారా ఉత్తీర్ణత సాధించి మొదటి పోస్టింగ్ పులివెందుల మున్సిపాలిటీ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన తనూజా ని మాజీ కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్స్ ఖాదర్ బాషా, రాజశేఖర్ రెడ్డి లు కలిసి పూల బొకే అందించి అభినందించడం జరిగింది, ఈ సందర్భంగా ఎర్రగుడి పల్లి జిల్లా పరిషత్ స్కూల్ కి సంబంధించి ప్రహరీ గోడ నిర్మాణం, పై అంతస్తులో ఇనుప కంచె ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం సమర్పించడం తో పాటు వివిధ వార్డ్ లలో ఉన్న సమస్యల గురించి కమీషనర్ దృష్టికి తీసుకెళ్లగా కమీషనర్ సానుకూలంగా స్పందించి త్వరిత గతిన పెండింగ్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా నిలిచిన డీఎస్పీ బి. మురళీ





పులివెందుల కదిలించే వార్త జులై 20

కడప రోడ్డులోని కొత్తపల్లి గ్రామ సమీపంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ తన వాహనంపై వెళ్తుండగా అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని కిందపడడంతో తీవ్ర రక్తస్రావ గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వెళ్తున్న పులివెందుల డీఎస్పీ బి. మురళి వెంటనే తన వాహనాన్ని ఆపి బాధితుడికి ప్రథమ చికిత్స అందించడంతో పాటు తాగునీరు ఇచ్చారు. అనంతరం తన వాహనంలోనే ప్రభుత్వ ఆసుపత్రి, వేంపల్లికి తరలించి వైద్యులతో మాట్లాడి వెంటనే చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. డీఎస్పీ బి. మురళి చూపిన సమయస్ఫూర్తి, మానవతా దృక్పథాన్ని స్థానికులు అభినందిస్తున్నారు.

# దస్తావేజు లేఖరులు జీవనోపాధి కోల్పోకుండా కాపాడండి

## - ప్రభుత్వం జీవో 396ను వెంటనే రద్దు చేయాలి

## - పులివెందుల దస్తావేజు లేఖరుల డిమాండ్

## - సి ఐ శ్రీరామ్ కు వినతి

పులివెందుల కదిలించే వార్త జూలై 20

ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 396 ను వెంటనే రద్దు చేయాలని పులివెందుల ప్రాంత దస్తావేజు లేఖరులు (డాక్యుమెంట్ రైటర్స్ ) తీవ్రంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానాన్ని నిరసిస్తూ ఈ నెల జూలై 20 నుండి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా "పెన్‌డౌన్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటించారు.?ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా, సోమవారం స్థానిక పోలీస్ ఇన్ స్పెక్టర్ శ్రీరామ్ ని కలసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.జీవో 396 అమలులోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది దస్తావేజు లేఖరులు తమ జీవనోపాధిని కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పీపీపీ విధానం వల్ల సామాన్య ప్రజల ఆస్తులకు భద్రత కరువవుతుందని, భవిష్యత్తులో ప్రజలు తమ భూములు మరియు ఆస్తులపై హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి జీవో 396ను రద్దు చేయాలని



దస్తావేజు లేఖరుల ఉపాధిని కాపాడటంతో పాటు ప్రజల ఆస్తులకు సంపూర్ణ భద్రత కల్పించాలని పులివెందుల దస్తావేజు లేఖరులు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన పోరాటానికి మరియు ఈ ఉద్యమానికి నియోజకవర్గ ప్రజలందరూ పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పైడిపాలెం రిజర్వాయర్‌కు చేరుతున్న కృష్ణా జలాలు

## - నీటి సరఫరా ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగిస్తాం

## - పరిశీలించిన మారెడ్డి జోగిరెడ్డి



సింహాద్రిపురం కదిలించే వార్త జులై 20

సింహాద్రిపురం మండలంలోని పైడిపాలెం రిజర్వాయర్‌కు కృష్ణా జలాలు చేరుతున్న నేపథ్యంలో తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి కడప జిల్లా జలవనరుల శాఖ అధికారులతో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ,పైడిపాలెం రిజర్వాయర్‌కు కృష్ణా జలాల చేరికను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని



తెలిపారు. నీటి సరఫరా ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందేలా నీటి నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.జలవనరుల శాఖ అధికారులు మాట్లాడుతూ, లిఫ్ట్ వ్యవస్థ ద్వారా నీటి సరఫరా సజావుగా కొనసాగుతోందని, రిజర్వాయర్‌లోకి చేరుతున్న నీటి పరిమాణాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన సాంకేతిక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ సి ఈ బాలచంద్రారెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ ఈ రమేష్, డిప్యూటీ ఇంజనీర్ డి ఈ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్లు ఏ ఈ స్ తో పాటు సంబంధిత అధికారులు ,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి:

## - విద్యార్థులకు బహుమతులు అందించిన,

## - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



నంద్యాల కదిలించే వార్త జూలై 20ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.నంద్యాల పట్టణంలోని ఏ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "నంద్యాల జిల్లా షైనింగ్ స్టార్స్ అవార్డ్-2026" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ ఎమ్ డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి.



రాజకుమారి మరియు విద్యాశాఖ అధికారులతో కలిసి ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా ఫలితాలు సాధించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభిమానుల మధ్య జన్మదిన అభినందనల వెల్లువ

## - ఘనంగా టీడీపీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి జన్మదిన వేడుకలు



వేముల కదిలించే వార్త జులై 20 టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం వేములలోని వారి నివాసంలో అభిమానులు శ్రేయోభిలాషులు పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వేముల ఎంపీడీఓ శారదామ్మా , డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ రంగయ్య , పంచాయతీ సెక్రటరీ రామాంజనమ్మ ,ఉపాధి హామీ ఈ సి మధుసూదన్ రెడ్డి మరియు వారి బృందం కలిసి పార్థసారథి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి, కేక్ కట్ చేయించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు శ్రేయోభిలాషులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# బీదనంచెర్ల వద్ద పీబీసీ కాలువలను పరిశీలించిన మారెడ్డి జోగిరెడ్డి





సింహాద్రిపురం కదిలించే వార్త జూలై 20

సింహాద్రిపురం మండలంలోని బీదనంచెర్ల గ్రామంలో చిత్రావతి రిజర్వాయర్ నుంచి కృష్ణా జలాలు వస్తున్న నేపథ్యంలో తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి కడప జిల్లా జలవనరుల శాఖ అధికారులతో కలిసి సోమవారం పీబీసీ కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.లి ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ,లి చిత్రావతి రిజర్వాయర్ నుంచి వస్తున్న కృష్ణా జలాలు రైతులకు సకాలంలో అందేలా పీబీసీ కాలువల ద్వారా నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. కాలువల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.జలవనరుల శాఖ అధికారులు మాట్లాడుతూ, పీబీసీ కాలువల ద్వారా నీటి ప్రవాహం సజావుగా కొనసాగుతోందని, నీటి పంపిణీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన సాంకేతిక చర్యలు చేపడుతున్నామని వివరించారు.ఈ పరిశీలనలో కడప జిల్లా జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ సి ఈ బాలచంద్రా రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ ఈ రమేష్, డిప్యూటీ ఇంజనీర్ డి ఈ శ్రీనివాస్,ఈ ఈ వెంకటేశ్వర్లు అసిస్టెంట్ ఇంజనీర్లు ఏ ఈ స్ తో పాటు సంబంధిత అధికారులు , టీడీపీ నాయకులు రామిరెడ్డి ప్రకాష్ రెడ్డి, కందుల ఓబుల్ రెడ్డి ,పాల్గొన్నారు.

# శక్తి యాప్ మీ చేతిలోని మొబైల్ లో ఉంటే పోలీస్ రక్షణ మీ వెంటే

**- మహిళల భద్రతకు పోలీస్ శాఖ అగ్ర ప్రాధాన్యం-**

**- సైబర్ భద్రత, అత్యవసర సేవల అంశాలపై విస్తృత అవగాహన**

**- హెల్ప్‌లైన్‌లే మహిళల రక్షణ ఆయుధాలు**

**- పులివెందుల అర్బన్ సి.ఐ శ్రీరామ్**




పులివెందుల కదిలించే వార్త జులై 20:-

మహిళల భద్రతను అత్యంత ప్రాముఖ్యతగా పరిగణించిన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలు, పులివెందుల డి.ఎస్.పి బి. మురళి పర్యవేక్షణ లో పులివెందుల అర్బన్ పరిధిలోని జె.ఎన్.టి.యు ఇంజనీరింగ్ కాలేజ్ లో సోమవారం మహిళా రక్షణ, శక్తి యాప్, సైబర్ భద్రత, అత్యవసర సేవలు వంటి కీలక అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పులివెందుల సి.ఐ శ్రీరామ్ మాట్లాడుతూ "మహిళలు సంక్షోభంలో చిక్కుకునే ప్రతి సారి పోలీస్ శాఖ వారి పక్కనే నిలబడే శక్తివంతమైన రక్షణ వ్యవస్థగా 'శక్తి యాప్' మరియు 112 అత్యవసర సేవలు పనిచేస్తున్నాయి." అని స్పష్టం చేశారు.ఎస్ ఓ ఎస్‌నొక్కిన క్షణంలోనే నియంత్రణ గదికి అలర్ట్ చేరి, 10 నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరేలా సదుపాయం అమలులో



ఉందని తెలిపారు.

**హెల్ప్‌లైన్‌లే మహిళల రక్షణ ఆయుధాలు .**

112, 1091, 181, 1930 వంటి కీలక హెల్ప్‌లైన్ నంబర్లు ప్రతి మహిళ చేతిలో ఉండాల్సిన రక్షణ ఆయుధాలు అని తెలిపారు.ప్రమాదాలను ముందుగానే గుర్తించే పద్ధతులు, స్వీయ రక్షణ టెక్నిక్స్ గురించి వివరించారు.

**సైబర్ భద్రత --- అప్రమత్తతే రక్షణ.**

మహిళలను లక్ష్యంగా చేసుకుని పెరిగిపోతున్న సైబర్ మోసాలు, ఫేక్ లింకులు, యూపీఐ, ఓటీపీ ఫ్రాడ్స్, సోషల్ మీడియా వేధింపులు గురించి పులివెందుల సి.ఐ శ్రీరామ్ తెలిపారు.

డిజిటల్ ప్రపంచంలో ప్రతి క్లిక్ ముందు ఆలోచన --- అప్రమత్తతే మీ రక్షణ" అని విద్యార్థినులకు స్పష్టం చేశారు. 'శక్తి' యాప్ --- మీ చేతిలోనే పోలీస్ రక్షణ. అధికారులంతా విద్యార్థినులకు శక్తివంతమైన సందేశం ఇచ్చారు.

**"శక్తి" యాప్ మీ చేతిలోని మొబైల్ లో ఉంటే... పోలీస్ రక్షణ మీ వెంటే !" అని పులివెందుల సి.ఐ శ్రీరామ్ పేర్కొన్నారు.ఈ**

కార్యక్రమంలో పులివెందుల పోలీస్ స్టేషన్ ఎస్.ఐ లు మధుసూదన్ రెడ్డి, తిమోతి, కాలేజ్ అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో జె.ఎన్.టి.యు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన

పులివెందుల కదిలించే వార్త జూలై 20

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త పెన్‌డౌన్ ఉద్యమంలో భాగంగా కడప జిల్లా పులివెందులలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదురుగా డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన చేపట్టారు.పులివెందుల సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన డాక్యుమెంట్ రైటర్లు, ఈ నెల ఈరోజు నుంచి 31వ తేదీ వరకు పెన్‌డౌన్ సమ్మె కొనసాగుతుందని ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ప్రభుత్వం వెంటనే జీవో నంబర్ 396ను ఉపసంహరించుకుని తమ జీవనోపాధిని కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.అలాగే పీపీపీ విధానం అమలులోకి వస్తే ప్రజల ఆస్తులు అన్యాక్రాంతమయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో దస్తావేజు లేఖరి సంఘం అధ్యక్షుడు వి. బసవరాజు, సీనియర్ డాక్యుమెంట్ రైటర్ డీసీబీ ప్రసాద్, డాక్యుమెంట్ రైటర్లు వల్లి, శివ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయిలో నారాయణ విద్యార్థినుల ప్రతిభకు గుర్తింపు

**- కలెక్టర్ చేతుల మీదుగా 'షైనింగ్ స్టార్స్' అవార్డుల ప్రదానం**

**- రూ.20 వేల నగదు పురస్కారం, మెడల్, ప్రశంసాపత్రం అందజేత**



వేంపల్లె (కదిలించే వార్త) జూలై 20:

పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావడంలో విద్యార్థులే కీలక పాత్ర పోషిస్తారని వేంపల్లెలోని నారాయణ విద్యా సంస్థల కరస్పాండెంట్ కె. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న 'షైనింగ్ స్టార్స్' అవార్డులను నారాయణ విద్యా సంస్థకు చెందిన విద్యార్థినులు కె. కీర్తన మరియు డి. కీర్తన అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు.సోమవారం కడపలోని మాధవి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా విద్యార్థినులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఒక్కో విద్యార్థినికి రూ.20 వేల నగదు చెక్కు, ప్రశంసాపత్రం, మెడల్‌లను ప్రదానం చేశారు.2026 పదో తరగతి ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థకు చెందిన కె. కీర్తన 587 మార్కులు, డి. కీర్తన 579 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు కరస్పాండెంట్ నారాయణ రెడ్డి తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతో ఈ ఘనత సాధ్యమైందన్నారు.ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యంతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి విద్యాసంస్థకు మరింత పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్జేడీ శ్యామ్యూల్, డీఈఓ షంషుద్దీన్, ఆర్ఐఓ పట్నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానుప్రకాష్, వేంపల్లె ఎంఈఓ వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# పార్థసారథి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత



వేముల, జూలై 20:

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం వేములలోని ఆయన నివాసంలో తెలుగు యువత నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా టీడీపీ మండల క్లస్టర్ కో కన్వీనర్ కూనపూరి శివరాం, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి లోకేపల్లి మల్లికార్జున రెడ్డి, రాంపుల్లయ్య కలిసి పార్థసారథి రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడుతూ, ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# నూతన కమిషనర్ కు అభినందనలు తెలిపిన స్టేట్ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్. మహబూబ్ బాషా



పులివెందుల కదిలించే వార్త జూలై 20 పులివెందల నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన శివ తనూజ కి స్టేట్ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్. మహబూబ్ బాషా మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి కాసిం వల్లి మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి దృశ్యాలువాతో కొన్ని నోట్బుక్కులు పెన్నులు ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం కమిషనర్ పులివెందులలో సమస్యలు ఏవైనా తమ దృష్టికి తీసుకురండి పులివెందుల ప్రజలకు మేలు జరిగే విధంగా పనిచేస్తానని ఆమె తెలిపారు. అలాగే మీరందరూ సహకరించాల్సిందిగా చెప్పడం జరిగింది

# భక్తిశ్రద్ధలతో మిట్టమల్లేశ్వరునికి అభిషేకాలు



పులివెందుల అర్బన్ కదిలించే వార్త జులై 20

పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండొ మెంట్పరమశివుడు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నరు.

# కుడి కాలువకు నీరు రాక రైతుల ఆవేదన- తీవ్ర ఇబ్బందులు

**- కుడికాలువకు వెంటనే నీరు విడుదల చేయాలి**

**- కాలువలో కూర్చుని నిరసన తెలిపిన రైతులు,**

**- వైకాపా నాయకులు**





లింగాల కదిలించే వార్త జులై 20

లింగాల,మండల పరిధిలోని లింగాల రోడ్డులో ఉన్న కుడి కాలవలో నీటి విడుదల కోసం సోమవారం రైతులు కాలువలో కూర్చుని నిరసన తెలిపారు. వీరికి తోడు వైకాపా నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత 20 రోజులుగా లింగాల కుడికాలువకు నీరు నిలిపివేయడంతో మండల పరిధిలోని పలు గ్రామాల్లో సాగు, తాగునీటి కోసం ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏలినినో సమస్యతో వర్షాలు సరిగా రావని, కరువు కోరలు సాస్తుందని వాతావరణశాఖ శాస్త్రవేత్తలు ఓవైపు చెపుతుంటే, మరోవైపు చిత్రావతి డ్యాములలో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ కుడికాలువ అధికారులు మాత్రం తమ స్వార్థపు కమిషన్ల కక్కుర్తి కోసం కాలవలో నీరు సరిగా ప్రవహించలేదని జమ్ము తొలగించే కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే కాలువకు నీరు విడుదల చేయాలని లేదంటే నాలుగు రోజుల్లో సంబంధిత అధికారుల కార్యాలయం వద్ద కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సహకారంతో భారీ ఉద్యమాన్ని చేపడుతామని లింగాల మండల వైకాపా నేతలు అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని రైతులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్న ఉషాకిరణ్ విద్యార్థిని

**- ప్రతిభతో మరిన్ని విజయాలు సాధించాలి**

**- కరస్పాండెంట్ బీఎస్ రమణారెడ్డి**



వేంపల్లె ((కదిలించే వార్త) జూలై 20 :విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ తమ ప్రతిభతో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని వేంపల్లెలోని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీఎస్ రమణారెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న 'షైనింగ్ స్టార్స్' అవార్డును ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని షేక్ అఫ్నాన్ అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. సోమవారం కడపలోని మాధవి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా విద్యార్థినికి రూ. 20 వేల నగదు చెక్కు, మెడల్, ప్రశంసాపత్రాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బీఎస్ రమణారెడ్డి మాట్లాడుతూ, క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదలతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విజయాన్ని మరిన్ని విజయాలకు పునాదిగా మలుచుకుని విద్యా, వ్యక్తిత్వ వికాసంలో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. షేక్ అఫ్నాన్ సాధించిన ఈ రాష్ట్రస్థాయి గుర్తింపు పాఠశాలకు ఎంతో గౌరవాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థిని విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.

# జీఓ 396 రద్దు చేయాలంటూ దస్తావేజు లేఖరుల నిరవధిక పెన్‌డౌన్ సమ్మె

**- సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట నిరసన..ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహరించాలంటూ డిమాండ్**



వేంపల్లె(కదిలించే వార్త )జూలై 20 :

ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీఓ నెం.396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వేంపల్లె సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలోని దస్తావేజు లేఖరులు సోమవారం నుంచి నిరవధిక పెన్‌డౌన్ సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ తమ డిమాండ్లకు ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ నెల 20 నుంచి 31వ తేదీ వరకు నిరవధిక పెన్‌డౌన్ సమ్మె కొనసాగుతుందని వారు తెలిపారు. రిజిస్ట్రేషన్ ఓ స్టాంపుల శాఖలో ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని, ప్రతిపాదిత రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తుల భద్రతకు భంగం కలిగించే విధానాలను ప్రభుత్వం పునఃసమీక్షించాలని కోరారు. దస్తావేజు లేఖరుల లైసెన్సులను పునరుద్ధరించి, లేఖరులు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్ల జీవనోపాధిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అమలు చేయనున్న పీపీపీ విధానం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది డీటీపీ ఆపరేటర్లు, స్టాంప్ వెండర్లు, దస్తావేజు లేఖరులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నేతి శంకర్, రెడ్డయ్య, మనోహర్ రెడ్డి, నరసింహ, పవన్ కుమార్, నాగేంద్ర, షాబుద్దీన్తో పాటు పలువురు దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# బ్రహ్మం సాగర్ లెఫ్ట్ కెనాల్‌కు నేడే నీటి విడుదల

**- ప్రారంభించనున్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**

**- రైతులు, ప్రజలు తరలిరావాలని టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి పిలుపు**





బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త జూలై 20

బ్రహ్మంగారిమఠం మండలంలోని ప్రముఖ బ్రహ్మం సాగర్ ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్‌కు మంగళవారం ఉదయం 10 గంటలకు సాగునీటిని విడుదల చేయనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి తెలిపారు. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కాలువ తూములను ఎత్తి నీటిని అధికారికంగా దిగువకు విడుదల చేస్తారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. లెఫ్ట్ కెనాల్ పరిధిలోని ఆయకట్టు రైతుల పంట పొలాలకు నీటి కొరత లేకుండా చూసేందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ నీటి విడుదలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల కాలువ కింద ఉన్న వేలాది ఎకరాల ఆయకట్టు రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు.

### హాజరుకానున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఈ నీటి విడుదల కార్యక్రమానికి నీటిపారుదల (ఇరిగేషన్) శాఖ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయకట్టు రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని తెలిపారు. కావున నియోజకవర్గ పరిధిలోని రైతులు, కూటమి నాయకులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా జరిగే ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాతృమూర్తికి నివాళులు

**- ఘనంగా కీ.శే. పుట్టా పోలమ్మ పెద్దకర్మ**

**- చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన టీడీపీ నాయకులు**



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త జులై 20 మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మాతృమూర్తి కీ.శే. పుట్టా పోలమ్మ పెద్దకర్మ కార్యక్రమాన్ని స్థానికంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జునరెడ్డి, చాపాడు సింగల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి హాజరై పోలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ తీవ్ర సానుభూతిని తెలియజేశారు. పోలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# బి.మఠం తహసీల్దార్ కార్తీక్ ఉదారత: మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**- ఎస్సీ కమిషన్ చైర్మన్ పర్యటన వెనువెంటనే స్పందించిన రెవెన్యూ యంత్రాంగం**

**- ఒక్కో కుటుంబానికి రూ.10 వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేత**

**- బాధిత కుటుంబాలకు కొండంత అండగా స్థానిక దాతలు, అధికారులు**





బ్రహ్మం గారి మఠం కదిలించే వార్త జులై 20గత ఫిబ్రవరి 5వ తేదీన బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని చిన్నాయపల్లె, జౌకుపల్లె, సమీపంలో తెలుగు గంగ కాలువలో పడి విషాదకర రీతిలో మృతిచెందిన ఇద్దరు దళిత యువకుల కుటుంబాలకు స్థానిక రెవెన్యూ యంత్రాంగం మరియు దాతలు అండగా నిలిచారు. మూడు రోజుల క్రితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ బ్రహ్మంగారిమఠం మండలంలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించిన విషయం విదితమే. ఆ పర్యటన అనంతరం వేగంగా స్పందించిన బి.మఠం తహసీల్దార్ కె. కార్తీక్, బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ, ప్రభుత్వం మరియు స్థానిక యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

### రూ.10 వేల ఆర్థిక సాయం నిత్యావసరాల పంపిణీ

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, స్థానిక దాతల ఉదార సహకారంతో సమీకరించిన నిధుల నుండి ప్రతి కుటుంబానికి రూ. 10,000 చొప్పున అత్యవసర ఆర్థిక సహాయాన్ని తహసీల్దార్ అందజేశారు. దానికి తోడు, ఆ కుటుంబాల దైనందిన అవసరాల నిమిత్తం భారీ స్థాయిలో నిత్యావసర సరుకుల కిట్లను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్తీక్ మాట్లాడుతూ

"తీవ్రమైన విషాదంలో ఉన్న ఈ కుటుంబాలకు మానసిక ధైర్యాన్ని అందించడంతో పాటు, భౌతికంగా ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉంది. ఈ క్లిష్ట సమయంలో ముందుకొచ్చి సహాయం అందించిన స్థానిక దాతల ఉదారత అభినందనీయం.

### విచారణ వేగవంతం.. న్యాయం చేస్తాం!

యువకుల మృతి ఘటనకు సంబంధించి ఇప్పటికే సంబంధిత శాఖల ద్వారా విచారణ వేగవంతంగా కొనసాగుతోందని తహసీల్దార్ తెలిపారు. విచారణ పూర్తయిన తర్వాత పూర్తి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, బాధిత కుటుంబాలకు చట్టపరంగా మరియు ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని రకాల పరిహారాలు, న్యాయం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆపద సమయంలో తమ ఇంటికి వచ్చి ధైర్యాన్ని నూరిపోసి, ఆర్థికంగా మరియు నిత్యావసరాల రూపంలో ఆదుకున్న తహసీల్దార్ కార్తీక్‌కు, అలాగే తోడ్పాటునందించిన దాతలకు బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు

# నగరపాలక సంస్థకు 33 వినతులు.

**- కమిషనర్ ఎఫ్.ఏ.సి శారదా దేవి**



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 20 జూలై

తిరుపతిలో నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 33వినతులు వచ్చాయని కమిషనర్ ఎఫ్.ఏ.సి శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 33 మంది వినతులు సమర్పించి తమ సమస్యలు తెలిపారు. కాగా శ్రీనగర్ కాలనీలో మా ఇంటిపక్కన వారు సెట్ బ్యాక్ వదలకుండా నిర్మాణం చేపట్టడంతో ఇబ్బందిగా ఉంది పరిశీలించాలని, రవీంద్ర నగర్ నందు కొందరు ప్రభుత్వ భూమి ఆక్రమించి రోడ్డు వేయకుండా అడ్డుపడుతున్నారు తగు న్యాయం చేయాలని, గరుడాద్రి నగర్ నందు మురుగునీరు రోడ్డుపై వెళు తున్నది కాలువ ఏర్పాటు చేయాలని, కొర్లగుంట లో మురుగునీటి కాలువలు శుభ్రం చేయాలని, ఎస్. టి. వి నగర్ నందు రాముల వారి గుడి వద్ద వీధి కులాయి, బోరు మరమ్మత్తు చేయించాలని, ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, డి.ఈ.లు ఏసీపీ పార్వతి ప్రియ, సర్వేయర్ గురువారెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పార్వేట ఉత్సవం

**- శ్రీవారిమెట్టు సమీపంలో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాల పంపిణీ**



తిరుపతి రూరల్ కదిలించే వార్త 20 జూలై తిరుపతి రూరల్ లో శ్రీవేంకటేశ్వరస్వామివారు నడిచిన పవిత్ర మార్గంగా భక్తులు విశ్వసించే శ్రీవారిమెట్టు సమీపంలో ఉన్న శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పార్వేట ఉత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం 7 గంటలకు ఆలయం నుంచి ఉత్సవమూర్తులు మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛారణల మధ్య ఊరేగింపుగా బయలుదేరి శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి చేరుకున్నారు. అక్కడ క్షేమతలిగ నివేదన అనంతరం పార్వేట ఉత్సవాన్ని నిర్వహించారు. దుష్టశిక్షణకు ప్రతీకగా స్వామివారు మూడుసార్లు బల్లెంను ప్రయోగించే విశిష్ట ఘట్టం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఆస్థానం నిర్వహించారు. తరువాత సాయంత్రం ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి తీసుకువచ్చారుఅన్నమయ్య సంకీర్తనలు భజనలు – అన్నప్రసాదాల పంపిణీ పార్వేట ఉత్సవం సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. భజన బృందాలు భజనలు, కోలాటాలతో భక్తులను అలరించగా, అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేఈవో డా.ఎ.శరత్, ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మీ, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్‌జయ, ఇతర అధికారులు, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన బెంగళూరు దొంగల అరెస్టు

**- రూ. 5 లక్షల విలువైన బంగారు గొలుసు, బైక్ స్వాధీనం**

**- బుక్కరాయసముద్రం పోలీసుల చాకచక్యం**





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, జులై 20 :

బుక్కరాయసముద్రంలో పట్టపగలే మహిళ మెడలోంచి బంగారు గొలుసు తెంచుకెళ్లిన అంతరాష్ట్ర చైన్ స్నాచర్లు ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు రూ. 5 లక్షల విలువైన 35 గ్రాముల బంగారు మంగళసూత్రం గొలుసుతో పాటు, దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. బుక్కరాయసముద్రం సి.ఐ సుబ్బరాయుడు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... ఈ ఏడాది మే నెల 23వ తేదీన బుక్కరాయసముద్రంలో పద్మావతి అనే మహిళ నడుచుకుంటూ వెళ్తుండగా, బైక్‌పై వచ్చిన ఇద్దరు అపరిచిత వ్యక్తులు ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బుక్కరాయసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### సాంకేతిక పరిజ్ఞానంతో వేట

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారి ఆదేశాల మేరకు, అనంతపురం రూరల్ డీఎస్పీ టీ. శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం సీఐ సుబ్బరాయుడు, ఎస్సై పి.వై. ఆంజనేయులు ప్రత్యేక బృందాలతో రంగంలోకి దిగారు. ఏఎస్ఐ మల్లి, సిబ్బంది వారధి, శ్రీకాంత్‌లతో కూడిన బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుల కదలికలపై నిఘా ఉంచింది. శనివారం నిందితులను పట్టుకుని విచారించగా ఉదంతం వెలుగుచూసింది.

### బెంగళూరు ముఠాగా గుర్తింపు

అరెస్టయిన నిందితులను బెంగళూరుకు చెందిన గణేష్, దేవనహళ్లికి చెందిన సూర్యగా గుర్తించారు. నిందితుల నుంచి దొంగిలించిన 35 గ్రాముల బంగారు గొలుసు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, కేసును అత్యంత వేగంగా ఛేదించిన సీఐ, ఎస్సై మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో వారం రోజుల కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత శిక్షణ శిబిరం ప్రారంభం






అనంతపురం, విద్య, కదిలించే వార్త, జులై 20 :

పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్) ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఐబీఎం స్కిల్‌బిల్డ్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ మరియు కార్పొరేట్ రెడీనెస్ ట్రైనింగ్ సెల్ సంయుక్త సహకారంతో "కృత్రిమ మేధస్సు – సైబర్ భద్రత" అంశంపై వారం రోజుల ప్రత్యేక శిక్షణ శిబిరం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. జూలై 20 నుండి 25 వరకు నిర్వహించనున్న ఈ శిక్షణలో మూడవ సంవత్సరం ఈసీఈ విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం, జనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజినీరింగ్, సైబర్ భద్రత, నైతిక హ్యాకింగ్, నెట్‌వర్క్ భద్రత, డిజిటల్ రక్షణ, ఆన్‌లైన్ మోసాల నివారణ, సమాచార భద్రత వంటి అత్యాధునిక అంశాలపై నిపుణుల ద్వారా సిద్ధాంత, ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిశోర్ మాట్లాడుతూ, భవిష్యత్తు ప్రపంచాన్ని కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత రంగాలే నడిపించను న్నాయని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంలో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించేందుకు కళాశాల ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థికి కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రతపై అవగాహన అత్యంత అవసరమని అన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడంతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను కూడా సొంతం చేసుకుంటారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను మరింత మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. ఉప ప్రిన్సిపాల్ మరియు ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ దీప్తి జోర్దానా మాట్లాడుతూ, ఈ శిక్షణలో సిద్ధాంత బోధనతో పాటు ప్రాయోగిక తరగతులు, ప్రత్యక్ష ప్రదర్శనలు, పరిశ్రమలో ఉపయోగించే ఆధునిక పద్ధతులపై శిక్షణ అందిస్తామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సాంకేతికంగా మరింత ప్రతిభ కనబరచాలని కోరారు. శిక్షణ మరియు ఉద్యోగ కల్పన విభాగం అధికారి వహీదా మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి సంస్థలతో కలిసి నిర్వహిస్తున్న ఈ శిక్షణ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఉద్యోగాలకు అవసరమైన సాంకేతిక, వ్యక్తిత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ వారం రోజుల శిక్షణలో నిపుణులు ప్రత్యక్ష బోధనతో పాటు వివిధ ప్రాజెక్టులు, అభ్యాస కార్యక్రమాలు, సమస్యల పరిష్కార విధానాలను విద్యార్థులకు పరిచయం చేయనున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ (గ్రా+=హా) లో 130 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS

**- గడువులోగా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశం**





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, జులై 20 :జిల్లా ప్రజల సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖ్రూా స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన 'పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్' (PGRS) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని బాధితుల నుండి 130 పిటీషన్లను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన ప్రతి అర్జీదారుడి సమస్యను ఆయన ఓపికగా విన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు ఎం.నాగభూషణం, ఎస్ మహబూబ్ బాషాలు కూడా పాల్గొని అర్జీల స్వీకరణలో భాగస్వాములయ్యారు.

**ముఖ్య విశేషాలు:**

అక్కడికక్కడే ఫోన్ లైన్లో ఆదేశాలు: కేవలం అర్జీలు తీసుకోవడమే కాకుండా, సమస్యల తీవ్రతను బట్టి జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించారు. అక్కడికక్కడే ఫోన్ ద్వారా సంబంధిత క్షేత్రస్థాయి పోలీస్ అధికారులతో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశిత గడువులోగా పరిష్కారం:



బాధితుల ఫిర్యాదులపై తక్షణమే చట్టప్రకారం విచారణ జరపాలని, నిర్దేశిత గడువులోగా సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులను ఎస్పీ ఆదేశించారు. జవాబుదారీతనంతో వ్యవహరించాలి: వచ్చిన ప్రతి పిటిషనర్‌కు న్యాయం జరిగేలా చూడటం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత జవాబుదారీతనంతో వ్యవహరించాలని, బాధితులను ఇబ్బందులకు గురిచేయకుండా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు.

**అర్జీదారులకు భోజన సదుపాయం:**

దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల సౌకర్యార్థం జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇస్కాన్ (ISKCON) సంస్థ సహకారంతో పీజీఆర్ఎస్‌కు విచ్చేసిన బాధితులకు, వారి సహాయకులకు పోలీస్ అధికారులు భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఎస్పీ ఆదేశాల మేరకు అధికారులు ఈ భోజన వసతిని స్వయంగా పర్యవేక్షించారు. పోలీసుల స్పందన, మానవీయ తీరు పట్ల అర్జీదారులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.



# "ప్రజాదర్బార్" సమస్యల పరిష్కారానికి కృషి

**- : రాష్ట్ర ఆర్థిక ఉ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**

**- : అనంతపురం రామ్ నగర్ లో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో "ప్రజా దర్బార్" నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..**




అనంతపురం, కదిలించే వార్త, జులై 20 :- అనంతపురంలోని రామ్ నగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్థిక ఉ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో వివిధ రకాల ప్రజా సమస్యలపై ప్రజలు, నాయకుల నుంచి వినతి పత్రాలను మంత్రి పయ్యావుల కేశవ్ స్వీకరించారు. సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.– ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తూ.. అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతోందని, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు.



ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.



## పారదర్శకంగా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి.

**- ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి.**

**- జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్**





అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, జులై 20 :

ప్రజాసమస్యల పరిష్కారవేదిక ద్వారా స్వీకరించే అర్జీలను పారదర్శకంగా పరిష్కరించాలని, అలాగే ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా సంబంధిత శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ఓ.ఆనంద్అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ ద్వారా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక,ఎన్ఆర్ఈజీ,అక్షరాంధ్ర పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ , రీ సర్వే, పీఎం సూర్య ఘర్, వ్యవసాయం జలధార, జి ఎస్ డబ్ల్యూ ఎస్ తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దారులు ఎంపీడీవోలు, ఏపీడీలు ఏపీవోలు సంబంధిత శాఖల మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్ పలు ఆదేశాలు ,సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్లకుసంబంధిం చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఫిర్యాదులను పరిశీలించి వాటిని పరిష్క రించాలన్నారు. జిల్లాలో జరుగుతున్న ఎస్. ఐ. ఆర్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటిసరఫరాప్రక్రియలో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండాశు ద్ధమైనతాగునీటిని అందించాలని తెలిపారు. నీటిట్యాంకులుపైపులైన్లలీకేజీ,క్షేత్రస్థాయిలో చేతి పంపుల మరమ్మత్తులు తదితర సమస్యలను గుర్తించి నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా గ్రామీణ చర్యలుచేపట్టాలని ఆదేశించారు. సూర్య ఘర్ ద్వారా కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ఎల్ –ని నో పై ప్రత్యేక దృష్టిని సారించి సన్నద్ధం కావాలన్నారు. జిల్లాలో అక్షరాస్యుల శాతం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం అక్షర ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి ఈ ఏడాది 1,34,671 మంది రిజిస్ట్రేషన్ చేసేలా లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1,09598 మంది అభ్యాసకులను రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 11 మండలాలు మాత్రమే రిజిస్ట్రేషన్ జరిగిందని ఈ ప్రక్రియకు సంబంధించి మిగిలిపోయిన ఆయా మండలాలలోనిఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో పెండింగ్ లో ఉన్న లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, హౌసింగ్ పీడీ శైలజ, డ్వామా పిడి సలీం భాష, వయోజన విద్య ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు ,ఏపీఎంఐపీ పిడి రఘునాథ్ రెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ శేషాద్రి శేఖర్, వ్యవసాయ శాఖ అధికారి సాలు రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ సమావేశం



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, జులై 20 :

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం ఎస్ ఐ ఆర్ ( స్పెషల్ ఇంటెన్సీ రివిజన్) పైగుర్తింపుపొందినరాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగాజరుగు తున్న ఎన్యూమరేషన్, డిజిటలైజేషన్ ప్రక్రియ గురించి తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో100% పూర్తిచేయడమే లక్ష్యంగా కార్యక్రమం వేగంగా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాల మొత్తం 20,38,523 మంది ఓటర్లకు గాను 18166 5 2 (89.12శాతం) సోమవారం మధ్యాహ్నం వరకు ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి తీసుకొని డిజిటైజ్డ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇంకను 2,21871 తిరిగి రానివి కాగా మ్యాపింగ్ కు సంబంధించి 16,35,329కాగా 181204 మ్యాపింగ్ కానివి దాకా ఉన్నట్లు తెలిపారు. ఏ ఎస్ డి వెరిఫికేషన్ 31916 పరిశీలించినవి కాగా ఇందులో 7233 వాస్తవంగా ఉండి తదుపరి చర్య అవసరం లేనివి అలాగే 24666 దాకా అన్ కలెక్టబుల్ గా ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈనెల 24 వరకు క్షేత్రస్థాయిలో మ్యాపింగ్ కానివి మ్యాపింగ్ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఈ ప్రక్రియను విజయంతం చేసేందుకు ఆయా బిఎల్ఎలు నిజాయితీగా పనిచేయాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బి ఎల్ ఓ లకు సమన్వయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవైనా లోపాలు ఉన్నట్లు తెలిస్తే సంబంధిత బి ఎల్ ఓ ల పై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ముసాయిదా ఓటరు జాబితా జూలై 31నప్రచురించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాలోల ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ కనక రాజు ,ఎస్.ఏ. శామ్యూల్ బెంజిమెన్, తెలుగుదేశంపార్టీ ప్రతినిధిగా నారాయణస్వామి, బిజెపి శ్యామ్, జనసేన కిరణ్ కుమార్, వైయస్సార్సీపి అమర్నాథ్ రెడ్డి సోమశేఖర్ రెడ్డి, ఐ. ఎన్. సి ఇమామ్, ఆమ్ ఆద్మీ తరపున మసూద్ వలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం...

**- జిల్లా జాయింట్ కలెక్టర్**

**- సి.విష్ణు చరణ్**



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, జులై 20 :ప్రజా సమస్యలను వేగంగా, పారదర్శకంగా, నిబంధనల మేరకు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ సమావేశ మందిరంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ఎస్ )రెవెన్యూ క్లినిక్ కార్యక్రమా లకు సంబంధించిన అర్జీలను ప్రజల నుండి జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన ప్రతి ఫిర్యాదు అర్జీని పరిశీలించి సమస్యల పరిష్కారానికి సంబంధితశాఖలఅధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలప్రకారంగడువులోగా సమస్యలను పరిష్క రించాలని సూచించారు. అలాగే భూసమస్యల పైప్రత్యేకదృష్టి నిసారించాలని ,రీసర్వేపూర్తయిన గ్రామాల్లోసరిహద్దు వివాదాలురికార్డు ల్లోనితప్పులు,విస్తీర్ణవత్యాసాలు తదితర అంశాలపైవచ్చే ఫిర్యాదులనుప్రాధాన్యతతో పరిష్కరించాలని, భూ సమస్యలపరిష్కారం లోనిర్లక్ష్యంవహి స్తేచర్యలుత ప్పవని జాగ్రత్తగా హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ1100 టోల్ ఫ్రీ సేవ ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రతి అర్జీదారులతో నేరుగా మాట్లాడిన తర్వాతే నివేదిక సమర్పించాలని మాట్లాడిన తేదీ సమయాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలోమండలస్థాయి అధికారులు ఖ చ్చితంగాప్రజాసమస్యల పరిష్కార వేదికకార్యక్రమంలో హాజరుకావాలని పెండింగ్ లో ఉన్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ప్రజల్లో 1100 సేవలపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు. నేటి రోజున సోమవారం జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుండి వివిధ సమస్యలతో కూడిన 712 అర్జీలు వచ్చాయి. ఇందులో 427 పీజిఆర్ఎస్ అర్జీలు కాగా 285 దాకా రెవెన్యూ అర్జీలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలోజిల్లారెవెన్యూ అధికారి ఏ. మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లి కార్జున రెడ్డి , కిరణ్మయి జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'షైనింగ్ స్టార్స్' కి శ్రీకారం చుట్టడం ప్రేరణాత్మకం..

**- : విద్యా రంగంలో సమూలమైన మార్పులు తీసుకొస్తున్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్..**

**- : అనంతపురము జిల్లాలో 192 మంది 10వ తరగతి విద్యార్థులకు, 38 ఇంటర్మీడియట్ విద్యార్థులకు "షైనింగ్ స్టార్స్ - 2026" కింద 20 వేల రూపాయల నగదు పురస్కారం, సర్టిఫికెట్, మెడల్ ల అందచేత**

**- : రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..**



అనంతపురం, కదిలించే వార్త, జులై 20 :

– 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ప్రేరణాత్మకం అని, విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.– అనంతపురం నగరంలోని జెఎన్టీయూ యూనివర్సిటీలో ఉన్న ఎన్టీఆర్ ఆడిటోరియంలో సోమవారం పాఠశాల పాఠశాల విద్యా శాఖ మరియు ఇంటర్మీడియట్ విద్య శాఖ వారు సంయుక్తంగా నిర్వహించిన "షైనింగ్ స్టార్స్ – 2026" కింద బహుమతి ప్రధానోత్సవ సభలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తదితరులతో కలిసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.– ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 'షైనింగ్ స్టార్స్ 2026' పేరుతో ప్రతిభావంతులైనటువంటి విద్యార్థులకు పురస్కారాలను ఇచ్చేటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినటువంటి రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ గారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈరోజు టెన్త్ క్లాస్‌లో, ఇంటర్మీడియట్‌లో అద్భుతాలు సృష్టించినటువంటి పిల్లల్ని పిలిచి, వాళ్ళకి నగదుతో పాటు సర్టిఫికెట్లు ఇవ్వడం.. ఆ పిల్లల్లో ఉన్నటువంటి ఉత్సాహాన్ని చూస్తే ఎంత మంచి కార్యక్రమమో అర్థమవుతుందన్నారు. ఇది ఒక ప్రేరణాత్మకంగా విద్యార్థులకు పనిచేస్తోందన్నారు. గత యాభై, అరవై సంవత్సరాలుగా విద్యా రంగంలో పేరుకుపోయినటువంటి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తూ, విద్యారంగాన్ని నూతన ఒరవడిలో తీసుకెళ్తున్నటువంటి వ్యక్తి మంత్రి నారా లోకేష్ అని అన్నారు. ఒకవైపు ప్రైవేట్ పాఠశాలలతో పోటీగా ప్రభుత్వ పాఠశాలల్ని నిలబెట్టి, ప్రైవేట్ వ్యవస్థ కన్నా ప్రభుత్వ పాఠశాలలు మెరుగైనవి అనేటువంటిది నిరూపించే దిశగా సమూలమైన మార్పులు తీసుకొస్తున్నారన్నారు. మరోవైపు పౌష్టికాహారం అందజేయడంగాని, విద్యార్థులకు ఆరోగ్య లోపాలు లేకుండా చూసుకుంటూ.. విద్యారంగంలో కూడా సిలబస్ వరకు పూర్తి మార్పుల్ని చేస్తూ, ఏది అవసరమో పిల్లలకి ప్రస్తుత తరుణంలో దానివైపు సిలబస్‌లో కూడా సమూలమైన మార్పులను మంత్రి లోకేష్ తీసుకొస్తున్నారన్నారు. విద్యార్థులలో చాలా చాలా మోటివేషన్ ఉందని, ఏదో సాధించాలనే తపన ఉందని, ఆ తపనకి ప్రభుత్వం చేయూతనిస్తే ఎన్ని అద్భుతాలు సృష్టించగలరు అనేది షైనింగ్ స్టార్స్ విద్యార్థులను చూస్తే అర్థమవుతుందన్నారు. 'షైనింగ్ స్టార్స్' విద్యార్థుల ఊహలకి రెక్కలు ఇవ్వాల్సినటువంటి బాధ్యత ఈరోజు ప్రభుత్వం మీద, సమాజం మీద ఉందన్నారు. ఈ నవతరానికి అన్ని రకాలుగానూ ప్రభుత్వం సహకారంగా నిలబడుతోందన్నారు. విద్య అనేది ప్రాధాన్యత రంగం అని, మంత్రి నారా లోకేష్ గారు విద్యార్థుల భవిష్యత్తును రూపుదిద్దేటువంటి పనిలో ఆయన చేస్తున్నటువంటి ప్రణాళికలకి మనమందరం కూడా సహకారం అందించాలని కోరుకుంటున్నానన్నారు.– ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ విద్యాశాఖలో మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చిన సంస్కరణల ఫలితాలు మనం ఇప్పుడు చూస్తున్నామన్నారు. పేదరికం నుంచి వచ్చి ఈ స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారంటే ఇది ప్రతి ఒక్కరు గర్వించదగ్గ విషయమన్నారు. ఇందులో విద్యార్థుల ప్రతిభతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహం చాలా ఉందన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ప్రస్తుతం ఈ షైనింగ్ స్టార్స్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని.. ప్రభుత్వం అందిస్తున్న వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు "షైనింగ్ స్టార్స్ – 2026" కింద 20 వేల రూపాయల నగదు బహుమతిని, సర్టిఫికెట్, మెడల్ లను అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.– ఈ సందర్భంగా 192 మంది 10వ తరగతి విద్యార్థులకు, 38 ఇంటర్మీడియట్ విద్యార్థులకు "షైనింగ్ స్టార్స్ – 2026" కింద 20 వేల రూపాయల నగదు పురస్కారం, సర్టిఫికెట్, మెడల్ లను మంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు అందజేశారు.– ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, ఆరె కటిక వెల్ఫేర్ చైర్మన్ హరికృష్ణరావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసింహమూర్తి, డిఈఓ బి.శ్రీనివాసరావు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఇంటర్మీడియట్ విద్య జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి ఎస్వీఎస్.గురువయ్య, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి వెంకటరమణ నాయక్, ఆయా శాఖల అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో వాల్మీకి ఎస్టీ హోదాపై కీలక చర్చ శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య




అనంతపురం, కదిలించే వార్త, జులై 20 :హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ ఆధ్వర్యంలో వాల్మీకి ఎస్టీ హోదా సాధనపై ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, వాల్మీకి సమాజానికి ఎస్టీ హోదా కల్పించాలనే డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. హక్కుల సాధన కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే, ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తూ శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడాయిపల్లి ఆది, ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాయి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగరాజు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుష్ప నారాయణరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీలకంఠారెడ్డి, శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ సహాయ కార్యదర్శి చిన్న, తాడిపత్రి కార్యదర్శి చంద్ర, అనంతపురం యూత్ అధ్యక్షుడు జగదీష్, రామలింగయ్యపల్లి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతపురం నూతన DM&HO వెంకటేశ్వర్లు

**- మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిసిన అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల DM&HOలు**

**- అనంతపురం నూతన ఐవీడిఎంఓకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- ఇరు జిల్లాల ఆరోగ్య సేవలపై అధికారులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష**

**- ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, PHCలు, CHCల పనితీరుపై మంత్రి సత్యకుమార్ యాదవ్ దిశానిర్దేశం**

**- రాష్ట్ర ఆరోగ్య సేవల బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- గ్రామీణ ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- ప్రతి PHC, జనజ ప్రజలకు ఆదర్శంగా నిలవాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్**





ధర్మవరం, కదిలించే వార్త, జూలై 20:–– ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో సోమవారం సాయంత్రం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారిని అనంతపురం జిల్లా నూతన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (ఐవీడిఎంఓ) వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (DM&HO) ఫైరోజ్ బేగం కూడా మంత్రిగారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఆరోగ్య సేవల పురోగతి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ఇరు జిల్లాల అధికారులతో విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఇరు జిల్లాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (Ayushman Arogya Mandirs), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (జఎజం), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (గాఎజం), పట్టణ ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్యులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సేవలందించాలని, మౌలిక వసతులు, మందుల లభ్యత, అవసరమైన వైద్య పరికరాలు, ప్రయోగశాల సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించాలని, మాతా–శిశు ఆరోగ్య సంరక్షణ, టీకా కార్యక్రమాలు, అంటువ్యాధుల నివారణ, అత్యవసర వైద్య సేవలు, దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపు, ప్రజారోగ్య



కార్యక్రమాల అమలులో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అనేక సంస్కరణలు అమలు చేస్తున్న నేపథ్యంలో అధికారులు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమన్వయంతో పనిచేయాలని మంత్రి పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ప్రతి ఆరోగ్య కేంద్రంలో సేవల నాణ్యత పెంచడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతపురం జిల్లా ఐవీడిఎంఓ మంత్రిగారి ఆశీస్సులు పొందుతూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా ఐవీడిఎంఓ కూడా ఇరు జిల్లాల ఆరోగ్య శాఖల మధ్య సమన్వయంతో ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు.మర్యాదపూర్వక భేటీ అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్, అధికారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజారోగ్య పరిరక్షణను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**- విభిన్న ప్రతిభావంతులే అత్యంత ప్రతిభావంతులు**

**- అద్భుతంగా రాణించే శక్తి సామర్థ్యాలు దిగ్యాంగులకు మాత్రమే ఉంది**

**- పుట్టపర్తికి రెవిన్యూ భవనంలో 52 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.65 లక్షల విలువైన మోటారు మూడు చక్రాల వాహనాల ఉచిత పంపిణీ**

**-- ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి**










పుట్టపర్తి, కదిలించే వార్త, జులై 20 :

సమాజంలోని ప్రతి ఒక్కరూ గౌరవప్రదమైన జీవితం గడపాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అన్నారు.సత్యసాయి జిల్లా పుట్టపర్తి రెవెన్యూ భవన్‌లో సోమవారం నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులకు మోటారు మూడు చక్రాల వాహనాల ఉచిత పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి, ఆర్డీఓ సువర్ణ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ అర్చన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొత్తం 52 మంది దివ్యాంగులకు రూ.65 లక్షల విలువైన మోటారు మూడు చక్రాల స్కూటర్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులు స్వయం సమృద్ధితో జీవించేందుకు అవసరమైన ప్రతి సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఉపాధి, విద్య, రవాణా, సామాజిక భద్రత వంటి అన్ని రంగాల్లో వారికి మరింత మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులకు అందిస్తున్న ఈ మోటారు వాహనాలు వారి నిత్యజీవితం లో ఎంతో ఉపయోగపడటమే కాకుండా, స్వతంత్రంగా తమ పనులు నిర్వహించుకునేందుకు దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు.వికలాంగుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి మాట్లాడుతూ, దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.వాహనాలు అందుకున్న లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, తమ ప్రయాణ అవసరాలు సులభతరం చేసిన కూటమి ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు,ట్రంక్ బాక్స్ , ప్లేట్లు, స్వెటర్లు, దుస్తులు పంపిణీ చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు మాజీమంత్రి ట్రాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వం నుంచి మంజూరైన ట్రంక్ బాక్సు పెట్టర్లు దుప్పట్లు ప్లేట్లు దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేశారు. సత్యమ్మ ఆలయం సమీపంలోని ఎస్సీ హాస్టల్లో 102 మంది విద్యార్థులకు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా విద్య సామాగ్రితో పాటు విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ వసతి వస్తువులను అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అత్యంత ప్రాధాన్యత కల్పించి కోట్లాది రూపాయలు విద్యార్థుల సంక్షేమానికి ఖర్చు చేస్తున్నారని గుర్తు చేశారు. నేటి బాలలే రేపటి పౌరులని విద్యలో రాణించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు ట్రంకుపెట్టే దుస్తులు దుప్పట్లు స్వేటర్లు ప్లేట్లు గ్లాసులు తదితర వస్తువులను మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రితో పాటు టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు జయప్రకాష్, సంక్షేమ వసతి వార్డెన్, ఇతర అధికారులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**- అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి**

**- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,జూలై,20: ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక **(PGRS)** కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 421 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, డీఆర్ఓ కొండయ్య,ఎస్‌డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710